తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
23 జూలై 2025
పేజీలు : 08



# మేడిపల్లిలో దర్జాగా ప్రభుత్వ భూముల కబ్జా



## బోడుప్పల్‌లో రోజు రోజుకు పుట్టుకొస్తున్న ఇంటి పట్టాలు

- ప్రభుత్వ స్థలాలపై కన్నేస్తున్న కబ్జారాయుళ్లు
- రూ. కోట్ల విలువ చేసే భూములు అన్యాక్రాంతం
- సర్కారు భూములను కాపాడుతారా అనేది వేచి చూడాలి.
- చర్యలు తీసుకుంటున్నాం - హసీనా,మేడిపల్లి మండల తహసీల్దార్

*మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ భూములు ఆక్రమించినా అడిగేవారు ఉండరన్న ధీమాతో కబ్జాదారులు పేట్రేగిపోతున్నారు. అధికార, అంగబలమే ఆసరాగా భూములు ఆక్రమించి దర్జాగా కొందరు అక్రమంగా కట్టడాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కులుండవు. అయినా కొందరు అక్రమా ర్కులు వాటిని చదును చేసుకుంటున్నారు.మండలంలో ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. అయినా రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోందే తప్ప.. అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదు.*

**బోడుప్పల్-జనంసాక్షి :**

కబ్జా దారులకు కనక వర్షం కురిపిస్తున్న సర్కారు భూములు వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా దారుల పాలిట కనక వర్షం కురిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములలో రాత్రి రాత్రే నిర్మాణాలు చేపడుతూ యాదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు.అంతే కాకుండా ఎప్పుడో సర్కారు పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలను ఇప్పుడు పాత తేదీలలో సృష్టించే విషయంలో బహిరంగ మార్కెట్ లో అందరికి తెలిసిన విషయమే. సర్కారు భూములు కబ్జాకు గురువుతున్న విషయం అందరికి తెలిసిన

➤ మిగతా 2లో..



# మూడు రోజుల్లో బిల్డింగ్ సీజ్ చేస్తాం


## చర్లపల్లిలో చకచకా అక్రమ కట్టడాలు
అనుమతి లేకున్నా మూడంతస్తుల నిర్మాణాలు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు
- చక్రం తిప్పుతున్న చైన్‌మెన్.. ఆఫీసర్లకు జేబులు ఫుల్?

జనంసాక్షి 22 Jul 2025 - Page 5 https://epaper.janamsakshi.org/clip/371523

- కాప్రా టౌన్‌ప్లానింగ్ అధికారి డీసీపీ కృష్ణమోహన్
- అక్రమ కట్టడాలపై 'జనంసాక్షి' కథనానికి స్పందన

**కాప్రా, జూల్కె 22 (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ బీఎన్‌రెడ్డి నగర్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. యూఎల్సీ పరిధిలోనూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతుండటంపై 'జనంసాక్షి' మంగళవారం ప్రచురించిన కథనానికి కాప్రా టౌన్‌ప్లానింగ్ అధికారి డీసీపీ కృష్ణమోహన్ స్పందించారు. యూఎల్సీ ఉన్నప్పటికీ ఉన్నతాధి కారుల ఆదేశాలను బేఖాతరు చేసి నిర్మిస్తున్న భవనాన్ని మూడు రోజుల్లో సీజ్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు పోలీసుల సహకారం తో చర్యలు చేపడతామన్నారు. జీహెచ్‌ఎంసీ నుంచి ఎలాంటి అను మతుల్లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటివారైనా చట్టపరమైన చర్య లు తప్పవని హెచ్చరించారు. బీఎన్‌రెడ్డినగర్‌లో యూఎల్సీ ఉన్నదని, అందులో ప్రభుత్వ స్థలాల పరిధిని తేల్చేవరకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దని కలెక్టర్ ఆదేశాలు కూడా ఉన్నాయని గుర్తుచేశారు.

### తెలంగాణ నీటి హక్కుల కోసం
# జంగ్ సైరన్ మోగిద్దాం

- బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొడదాం
- ఆంధ్ర ప్రదేశ్ జలదోపిడిని అడ్డుకుందాం
- గోదావరిలో తెలంగాణ వాటాను కాపాడుకుందాం
- శాలివాహన డిగ్రీ కళాశాలలో బానకచర్లపై తెలంగాణ నీటి హక్కుల కోసం విద్యార్థులకు అవగాహన



**తాండూరు జులై 22(జనంసాక్షి) :** తెలంగాణ నీటి హక్కుల కోసం జంగ్ సైరన్ మోగిద్దామని బీఆర్ఎస్వీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శాలివాహన డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్వీ వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ కోట్ల మహిపాల్, జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, నియోజకవర్గ అధ్యక్షులు జోగుల ఎబినేజర్, పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, భానులు విద్యార్థులకు కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు గోదావరి జలాల నుంచి

➤ మిగతా 2లో..

## మాయ మాటలు చెప్పి వృద్ధురాలి వద్ద నుండి తులం 2 గ్రాముల బంగారం చోరీ



**మర్పల్లి జూలై 22 (జనంసాక్షి) :** మాయ మాటలు చెప్పి వృద్ధురాలు వద్ద నుండి 1 తులం 2 గ్రాముల బంగారం చోరీ చేసిన సంఘటన మర్పల్లి మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మర్పల్లి మండల పరిధిలోని కొత్లా పూర్ గ్రామానికి చెందిన యం. కమలమ్మ కూరగాయల కొనుగోలు నిమిత్తం మార్కెట్కు వచ్చింది. ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చి నీ మెడలో ఉన్న గుండ్లను చూసి అలా మెడలో ఉన్న గుండ్లతో మార్కెట్లోకి వెళ్తే దొంగలు ఉన్నారని వాటిని భద్రపరుచుకోవాలని ఆమెకు చెప్పాడు. అతనిని నమ్మిన ఆమె ఆ గుండ్లను తీసి ఒక ప్లాస్టిక్ కవర్లో వేసుకొని భద్రపరుచుకుంది. అది గమనించిన ఆ గుర్తుతెలియని వ్యక్తి ఆ కవర్లను తీసి ఆ కవరు ప్లేస్‌లో ఇంకొక కవరును పెట్టాడు. కొద్దిసేపటి తర్వాత ఆ కవరను తెరిచి చూడగా అందులో శెనగలు ఉన్నాయి. కంగు తిన్న ఆమె దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే మార్కెట్లో రెండు సెల్ ఫోన్లు కూడా దొంగలించబడినవని సమాచారం.

## ఇందిరా గాంధీ సోసైటీని అభివృద్ధి పరచడమే లక్ష్యం

- ఇందిరా గాంధీ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్



**రాజేంద్రనగర్,జూలై21(జనం సాక్షి) :** 6 దశాబ్ధాలుగా సభ్యులు ఊహించిన విధంగా అభివృద్ధి చెందని ఇందిరా గాంధీ సోసైటీని అద్భు తంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకువెళతామని ఇందిరా గాంధీ కో- ఆపరే టివ్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ అన్నారు. గ్రేటర్ మహానగరంలో ఉండి అంతర్జాతీయ విమానశ్రయానికి కూత వేటులో ఉన్న తమ హౌజింగ్ సొసైటీలో మౌలిక సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గంతో కలసి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈనెల 19వ తేదీన సోసైటీకి నిర్వహించిన ఎన్నికల్లో నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నాగేశ్వరరావు సోమవారం వెల్లడించారు. అధ్యక్షుడిగా సంకూరి జయప్రకాష్, ఉపాధ్యక్షుడుగా కె.ఎల్లప్పు, కార్యదర్శిగా మల్లెల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా బి. ఫణి కుమార్, పాలకవర్గ సభ్యులుగా వి. లలిత, జి. సురేశ్, వి. రమేష్, బి.శ్రీనివాస్ గౌడ్, ఎం.ప్రభాకర్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ మాట్లాడుతూ 1964లో ఏర్పడిన ఇందిరా గాంధీ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 200 ఎకరాల స్థలంలో నివాస యోగ్య ఔట్ సిద్ధం చేయగా, 803 మంది తమ సో సైటీలో ప్లాట్లు కలిగి ఉన్నారని తెలిపారు. నేటికి రహదా రులు, డ్రైనేజీ పైప్లైన్లు, మంచినీటి సరఫరా వంటి కనీస మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం పెద్ద సమస్య గా మారిందన్నారు. కొత్త పాలకవర్గంతో కలసి 6 దశాబ్దా లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి కళను సాధించి తీరుతా మన్నారు. ఇందిరా గాంధీ సో సైటీలోకి రావడానికి ప్రధాన రోడ్డుమార్గం లేకపోవడం ఇబ్బంది కరంగా ఉందని, రవి ఫుడ్స్ వైపు నుంచి ప్రధాన లింక్ రోడ్డును త్వరలోనే అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పార్కు స్థలాలను ఆహ్లాదబరితంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సొసైటీ ఆవరణలో ఆలయం అభివృద్ధి. పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడానికి పాలకవర్గ సహకారంతో కృషి చేస్తామని జయ ప్రకాష్ వివరించారు.

## ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**రాజేంద్రనగర్, జూలై22(జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు అంగ రంగ వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే అమ్మవారిని ఫలహారం బండి ఊరేగింపు లో రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు నెత్తిన ఫలహారం బోనం అమ్మవారికి సమర్పించారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నారు. బ్యాండ్ తాళాలు, విచిత్ర వేషధారణలతో పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల విన్యాసాలతో కన్నుల పండువగా జరిగింది. ఈ దైవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కళాకారులు, పోతురాజుల నడుమ రాజేందర్ రెడ్డి తో కలిసి చిందులు వేశారు.

## అలుపెరుగని కమ్యూనిస్టు యోధునికి ఘన నివాళులు

**హయత్ నగర్, జులై 22 (జనం సాక్షి)**
వనస్థలిపురం ప్రశాంత్ నగర్ లో తెలంగాణ అధ్యయన వేదిక ఆధ్వర్యం లో కామ్రేడ్ అచ్యుతానంద సంతాప సభ ను తెలంగాణ అధ్యయన వేదిక కన్వీనర్ కట్టా భగవంత రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కామ్రేడ్ అచ్చుతానంద కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి గా పనిచేశారు. అత్యంత నిరు పేద కుటుంబం లో జన్మించిన అచ్చుతానంద ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించారు. చిన్నతనం లోనే తల్లిదండ్రులను కోల్పోయారు. తొలుత కాంగ్రెస్ లో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించినా ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎనిమిది దశాబ్దాల పాటు అలుపెరుగని కమ్యూనిస్టు యోధునిగా ప్రజల కొరకు కృషి చేశారు. 102 వ సంవత్సరంలో అమరుడైన అచ్యుతానందకు నివాళులు తెలుపుతూ మహోన్నతుడైన కామ్రేడ్ అచ్చితానంద ఆశయాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ప్రజల పక్షాన కార్మిక, కర్షక లోకానికి ప్రయోజనకరంగా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి శ్తెలంగాణ అధ్యయన వేదిక, ప్రశాంత్ నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బి జె ఎమ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, డాక్టర్ కేశవరావు, సిహెచ్ జగన్మోహన్ రెడ్డి, జగదీశ్వర్, జగన్మోహన్, బిక్షపతి, మల్లారెడ్డి, మల్లయ్య, టి. రాములు, యాదగిరి, బాలచందర్, రవీందర్ రెడ్డి ,బలరాం, పి గోవర్ధన్, టి వెంకట్, నరసింహారెడ్డి, బ్రహ్మచారి ,కృష్ణారావు, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి,అనసూయ, టాప్రా మహిళా నాయకురాలు లింగంపల్లి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై అధికారులను కలిసిన కాంగ్రెస్ నేతలు



**రాజేంద్రనగర్,జూలై22(జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీలో ని 5,6,7,8,9, 18 వార్డులలో ని పలు సమస్యలపై డీఈఈ శివ సాయిని కలిసి వివరించారు. సానుకులం గా స్పందించిన డీఈఈ పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, ముత్యాలు పాల్గొన్నారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీ జలమండలి నూతన జిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నీటి సమస్యపై స్పోర్ట్స్ పార్క్ రిజర్వాయర్ వీలైనంత త్వరగా ప్రారంభించాలని, అలీజాపూర్ ,అల్కాపూర్ టౌన్షిప్ నీటి సమస్యపై పరిష్కరించాలని కోరారు.

## మేడిపల్లిలో దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా ?

కనీసం వాటిని పరిరక్షించడానికి ఏలాంటి చర్యలు తీసుకోక పోవడం చూస్తుంటే కబ్జాలో "తల పాపం తిలా పిడికెడు" ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**సర్కారు భూములే కబ్జా దారులకు ఆదాయవనరు...**

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 63/26 నుండి 63/39 లో సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చూపిస్తున్నాయి. కానీ వాస్తవంగా మాత్రం కేవలం ఇరవై, ముప్పై రెండు ఎకరాలు మాత్రమే ఉంటుందనేది అంచనా. మిగిలిన భూమి పూర్తి స్థాయిలో కబ్జాలకు గురైంది. రాత్రికి రాత్రే ఇంటి పట్టాలు తయారు చేయాడం ఇండ్ల నిర్మాణం చేయాడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇలా చేపట్టిన ఇండ్లల్లో ఉండేది మాత్రం పేదలే అయిన దాని నిర్మాణం వెనుక ఖద్దరు నేతల హస్తం పెద్ద యెత్తున ఉందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ ప్రస్తుతం భూమి ధర గజం ముప్పై వేల వరకు ఉంటుంది. ఇక్కడ 60,120 గజాల చొప్పున ప్లాట్లు చేయాడం అ ప్లాట్లకు నోటరి లేదా పాత పట్టాలు సృష్టించి క్రయవిక్రయాలు చేయాడం జరుగుతుంది. ఈ స్థలాలలో ఎక్కువగా రాత్రి పూట లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో ఎక్కువ భాగం నిర్మాణాలు చేస్తుంటారు. పేరు పెదలది కాగా ఆదాయం మాత్రం పెద్దల జేబుల్లోకి వెళ్తుంది.

**రెవెన్యూ అధికారులపై వత్తిడిలు...**

ప్రభుత్వ భూములను పూర్తి స్థాయిలో సంరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలనేది రెవెన్యూ అధికారుల అలోచన కానీ ఇక్కడ కబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు ఒక అడుగు ముందుకు రెండడుగుల వెనక్కి అనే చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణ పూర్తి స్థాయి భాద్యత రెవెన్యూ అధికారులదే అయిన కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకి నిర్లక్ష్యం అంటే వారి నుండి ఏలాంటి సమాధానం రాదు.ఎప్పుడైనా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవడానికి వెళ్ళిన వారికి పలువురు రాజకీయ పార్టీల నేతల నుండి తీవ్రమైన వత్తిడిలు వస్తూనే ఉంటాయి.మరీ రాజకీయ నాయకుల వత్తిడిలకు తలొగ్గి సర్కారు భూములను కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తారా లేక తమ వృత్తి ధర్మాన్ని ఉపయోగించి సర్కారు భూములను కాపాడుతారా అనేది వేచి చూడాలి.

**చర్యలు తీసుకుంటున్నాం: హసీనా,మేడిపల్లి మండల తహసీల్దార్**

బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము.ఇప్పటికే అక్కడ భూముల వివరాలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక అందించడం జరిగింది. రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై కేసులు నమోదు చేశాం.భవిష్యత్తులో కూడా కబ్జాకు పాల్పడిన వారెవరైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయి.

## తెలంగాణ నీటి హక్కుల కోసం జంగ్ సైరన్ మోగిద్దాం

దక్కాల్సిన నీటి హక్కులపై ద్రోహం జరుగుతోందని తెలిపారు.
ఢిల్లీ వేధికగా హైలెవల్ కమిటికి అంగీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సంతకం ఇప్పుడు రైతుల పాలిట మరణశాసనంగా మారిందని అన్నారు. కండ్లముందు గోదావరి పారుతున్న నీళ్లు రైతుల పొలాకు మల్లించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్ కు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వేల్లడించారు. చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలు చీకటి ఒప్పందం వల్ల తెలంగాణకు ముప్పు ఏర్పడుతోందని అన్నారు. జల దోపిడిపై కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పోరాటంను ఎండగట్టేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. బనకచర్ల ఉద్యమానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీఆఎస్వీ నాయకులు వినోద్ కుమార్, శ్రీధర్, ఫయాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శివకుమార్ గౌడ్

**గిఫ్ట్ ఏ స్మాయిల్లో లక్ష రూపాయల చెక్కు అందజేత**



**కాప్రా,జులై 22 (జనం సాక్షి ):** మాజీ మంత్రి బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ను కాప్రా సర్కిల్ బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండాల శివకుమార్ గౌడ్ మంగళవారం నందిన గర్లోని ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిశారు. గిఫ్ట్ ఏ స్మాయిల్ కార్యక్రమంలో భాగంగా లక్ష రూపాయల చెక్కును కెటిఅర్ కు అందజేశారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందజేసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాపాడటంతో పాటు అన్ని కార్యక్రమాల్లో చురుగ్గ పాల్గొంటున్న శివకుమార్ గౌడ్కు రానున్న రోజులలో నముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాగరం మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు గూడురు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జులై 22 (జనం సాక్షి) :** మండల ఆఫీస్ ఆవరణ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ తల్లి దీవెన లతో హయత్ నగర్ వాసులందరు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని వారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు( ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సలహాదారులు) ఉగాది ఎల్లప్ప, ఆలయ చైర్మన్ ఎర్ర రవీందర్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# దేవేందర్ నగర్ కాలనీ పేస్ 2 నూతన కార్యవర్గం ఎన్నిక

**బోడుప్పల్-జనంసాక్షి :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ పేస్టు అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించి, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్న రాజు ,దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు చిన్నం గణేష్, ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తానని, కాలనీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి కాలనీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు చిన్న గణేష్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తీరుస్తానని అన్నారు.



అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు బైరుగొండ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బైరు మధు, కోశాధికారి పారుపల్లి సోమనసింహ, ముఖ్య సలహాదారులు సత్తయ్య, యాదగిరి, అంజయ్య, బాలేశం, ఉపాధ్యక్షులు బడక సోములు, జోగు ఆంజనేయులు, భీమగోని రవి గౌడ్, మన్నె గోవర్ధన్, ఉప కోశాధికారులు కర్ర బీరప్ప, మల్యాల రాజశేఖర్, ఎస్కే అబ్దుల్లా , కప్పే బిక్షపతి ,గొడుగు కరుణాకర్, ఏనుగు భాస్కర్ ,చిన్నం రాములు,గిరి ,బొంగు మల్లేష్ ,తాటిపల్లి నాగరాజు, తాటిపల్లి సాయికుమార్, తుప్పలు శ్రీశైలం, శ్రీశైలం, మల్లయ్య, మేనయ్య ,సోమయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించండి

- ఎంపీడీవో అపర్ణకు వినతి పత్రం
- మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు బేగరీ అంజయ్య

షాబాద్, జూలై 22(జనం సాక్షి): ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని షాబాద్ మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు బేగరీ అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఎంపీడీవో అపర్ణకు వారంతరపు సమావేశ కార్యక్రమం ను బహిష్కరిస్తున్నట్లు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రతిరోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో,



కుంటల్లో బాధ్యతగా పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. నాలుగు నెలల జీతాలు రాకపోవడంతో రోజువారి జీవన విధానంలో చాలా కష్టాలు అనుభవిస్తున్నామని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మాజీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మతల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ జులై 22 (జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యంతో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలుకుల సత్యనారాయణ, కొలుకుల జైహింద్, విట్టల్ గౌడ్, లక్ష్మణ్, విగ్నేష్, రాజేష్, వినోద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమిలో ఇంకుడు గుంత!

**మోమిన్ పేట ( జనం సాక్షి)**



మోమిన్ పేట మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదే గ్రామానికి చెందిన సర్వే నంబర్150 లో గల భూమిలో ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న అట్టి భూమికి చెందిన యజమానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంకుడు గుంత తవ్వించారు. ఇట్టి విషయమై కుటుంబ సభ్యులు కార్యదర్శిని అడగ్గా అట్టి భూమి ప్రభుత్వ భూమి అని త్రవించాను మీ పట్టా భూమి అని తెలవదు అని చెప్పగా, ఈ సమాచారం తెలుసుకున్న ఎంపీఓ యాదగిరి ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించగా. ఈ విషయమై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, జన సంచారం ఉండే ప్రాంతము, కాబట్టి ఇక్కడ ఇంకుడు గుంతతీయడం వల్ల చుట్టుపక్కల కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందని ఊరు చివరన ఇంకుడు గుంత తవ్వించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కార్యదర్శికి, ఎంపీఓ యాదగిరికి వివరించారు. తమకు న్యాయం జరిగేలా పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.




## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించే దిశగా రహదారి అభివృద్ధి చాలా కీలకం.

### ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.

తాండూరు జులై 22(జనంసాక్షి) :
రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించే దిశగా ఈ రహదారి అభివృద్ధి చాలా కీలకమని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.టిఎస్ పోలీస్ అకాడమీ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి (ఎన్.హెచ్-163) విస్తరణపై ఎస్ఎంపి మోడల్ స్కూల్లో హైదర్ షాకోట్లో ఏర్పాటు చేసిన సాధన సమితి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ఎస్ పోలీస్ అకాడమీ నుండి మన్నెగూడ ప్రధాన రహదారి అభివృద్ధి, వికారాబాద్ జిల్లా ప్రజలు మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లావాసులకు ఎంతో అవసరం అని పేర్కొన్నారు.సమావేశంలో రహదారి విస్తరణ పనుల ప్రగతి,ట్రాఫిక్ నియంత్రణ కోసం తీసుకోవలసిన చర్యలపై శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులతో సమగ్ర చర్చ నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించే దిశగా ఈ రహదారి అభివృద్ధి చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కే.గోపాల్ రెడ్డి,మనోహర్ రెడ్డి,చంద్రప్రకాష్ రెడ్డి,డాక్టర్ జగన్ మోహన్,వెంకట్ రఘురాం,భీమ్ రెడ్డి, వంశీ, నర్సింలు,జనార్దన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జయకృష్ణ,వెంకటేశ్వర రెడ్డి, శ్రీశైలం, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుత్యానందన్‌కి ఘన నివాళులు అర్పించిన వనస్థలిపురం శాఖ



**హయత్ నగర్, జూలై 22 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వనస్థలిపురం శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్ దగ్గర కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కి భూష రాజు కాశయ్య అధ్యక్షతన సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల కార్యకర్తలు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ సిపిఐ పార్టీ నుంచి 1964 సిపిఎం పార్టీగా విడిపోయినప్పుడు పార్టీని నిర్మాణంలో పెట్టం లో అచ్యుతానందన్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర సమరయోధులుగా జైలు జీవితాన్ని అనుభవించారు అచ్యుతానందన్. వారు కేరళ ముఖ్యమంత్రి గా 2006 నుండి 2011 వరకు బాధ్యత వహించారు. కేరళ రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రగామి గా నిలపడం లో తన చివరి శ్వాస వరకు పనిచేశారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడడం లో వారు ముఖ్యపాత్ర పోషించారు. వైద్య, విద్య, అన్ని రంగాల లోనూ కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడం లో వీరు విశేష కృషి చేశారు. దేశం లో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం బతికినంత కాలం నిబద్ధతతో పనిచేసిన గొప్ప నాయకుడు, వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం శాఖ కార్యదర్శి భారతమ్మ వరలక్ష్మి, రాధమ్మ, గంగమ్మ, రేణుక, జ్యోతి, జయమ్మ, ఝాన్సీ, అర్జున్, పోలేని చిరంజీవి పాల్గొన్నారు.

# విద్యార్థులు దాతలు అందించిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

### జీ.ఎన్.సీ ఫౌండేషన్ చైర్మన్ చందు



**చేవెళ్ల, జూలై 22 (జనంసాక్షి)** విద్యార్థులు దాతలు అందించిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని జీ.ఎన్.సీ ఫౌండేషన్ చైర్మన్ చందు అన్నారు. దాతలు పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి బ్యాగులు స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ గొల్లపల్లి, అనుబంధ గ్రామమైన ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జి.ఎన్.సి ఫౌండేషన్ చైర్మన్ చందు సహకారంతో బ్యాగులు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు దాతలు అందించిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా దాతలు పాఠశాల అభివృద్ధి లో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చందుని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషారాణి, కాంగ్రెస్ సినియర్ నాయకులు కందికొండ లక్ష్మణ్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానంద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, జూలై 22 (జనంసాక్షి) :** కేరళ మాజీ సీఎం వివిస్ అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యంతో కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ సోమవారం మృతి చెందడం చాలా బాధాకరమని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు అనుభవిజ్ఞుడైన వివిస్ అచ్యుతానందన్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వివిస్ అచ్యుతానందన్ పోలిట్ బ్యూరో మాజీ సభ్యులు, కేరళలో వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల పట్టణ కార్యదర్శి నరేష్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మండల అధ్యక్షుడు కిష్టయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, అరుణ్ కుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు రాములు, సిఐటియు నాయకులు దస్తగిరి, ఎట్టయ్య, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసిన గొప్ప యోధుడు అచ్యుతానందన్

- సీపీఎం అగ్రనేత కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు విప్లవ జోహార్లు
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూరు జులై 22(జనంసాక్షి):** నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసిన గొప్ప యోధుడు అచ్యుతానందన్ అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కేరళ మాజీ ముఖ్యమంత్రి సీపీఎం అగ్రనేత కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ (101) చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ కామ్రేడ్ వి ఎస్ అచ్చుతానందన్ సీపీఎం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పనిచేసిన గొప్ప యోధుడు అని అన్నారు ట్రావెల్ కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో పోరాడి జైలు పాలు అయ్యి, అజ్ఞాత జీవితం గడిపారని అన్నారు. భారతదేశంలో మార్క్సిస్టు సిద్ధాంతాల ను వ్యాప్తి చేయడం శ్రామికులు, పేదల కోసం సమరశీల పోరాటాలు నిర్మించడం వారి సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన తొలి తరపు విప్లవ యోధుల్లో కామ్రేడ్ విఎస్ అచ్చుతానందన్ ది ప్రత్యేక పాత్ర అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల చీలిక సమయంలో 1964లో సీపీఎం ఏర్పాటు చేసిన 32 మందిలో అచ్చుతానందన్ ఒకరని అన్నారు. కేరళ రాష్ట్ర శాసనసభకు ఏడుసార్లు ఎన్నికయ్యారని, 15 సంవత్సరాల పాటు ప్రతిపక్షనేతగా వ్యవహరించాలని సీపీఎం కేరళ రాష్ట్ర కార్యదర్శిగా పోలీస్ బ్యూరో సభ్యులుగా అనేక హెూదాలో పార్టీ కోసం పని చేశారని తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు .ఈ కార్యక్రమలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య, సిఐటియు ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, రవికుమార్, బాలప్ప, ఉన్నారు.

# ప్రస్తుత టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలి



**నిజాంపేట్ జులై 22 (జనంసాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ కమ్యూనిటీ హాల్ క్రీడా ప్రాంగణాల టెన్నిస్ కోర్టుల టెండర్లను రాజకీయ నాయకుల ఉత్సలంతోనే నడుస్తున్నాయని, అండదండలు ఉన్న కొంతమందికి మాత్రమే టెండర్లు దక్కుతున్నాయని ప్రస్తుత టెండర్లను రద్దు చేసి ఓపెన్ టెండర్లు నిర్వహించాలనిక భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ తెలిపారు ఈ మేరకు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపేట మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ కమ్యూనిటీ హాల్ ఇస్తాను వివిధ క్రీడా ప్రాంగణాల అయినా టెన్నిస్ కోర్ట టెండర్లు ఇస్తాను రీతిగా రాజకీయ నాయకుల ప్రోత్సలంతోను లేదా మరి ఇతర కారణాల వలన కొంతమందికి మాత్రమే అటెండర్లో పాల్గొనే అవకాశం లభించడం వారికి మాత్రమే ఆ టెండర్లు దక్కడం జరుగుతుందని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ పనుల గురించి పిలిచే టెండర్లు కొంతమందికి మాత్రమే సంబంధిత టెండర్ల విషయం తెలుస్తుందని ఇంకా కొంతమంది అయితే దొడ్డి దారిన పనులను కేటాయిస్తున్నారని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారని ,అలాంటి ఆరోపణలు నిజం కాదు అని తెలియాలి అంటే ప్రస్తుతం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న వివిధ టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కమ్యూనిటీ హాల్లో , క్రీడా ప్రాంగణాల టెండర్ల తో పాటుగా కార్పొరేషన్ పరిధిలో జరిపే వివిధ పనులను ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొన్న కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్ల పైన నీరు నిలవడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ మ్యానుఫూల్స్ , నాలా క్లీనింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని నిజాంపేటలోని వివిధ కాలనీలలో కుక్కలు, దోమల సమస్య విపరీతంగా ఉందని నిజాంపేటలోని మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపాలని కమిషనర్‌కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, నిజాంపేట సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్, సీనియర్ నాయకులు విజయ్ వేణు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా డి అడిక్షన్ సెంటర్..

- అర్హత లేని వారిచే నడుస్తున్న వేద డి అడిక్షన్ సెంటర్
- ప్రభుత్వ అధికారుల పరిశీలనలో వెల్లడైన నిజాలు
- చట్టపరమైన చర్యలు తప్పవు
- సెంటర్‌కు ఒక్క అనుమతి కూడా లేదంటున్న అధికారులు





**హయత్ నగర్, జూలై 22 (జనంసాక్షి):** ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఓడి అడిక్షన్ సెంటర్. వ్యసనాలకు అలవాటు పడిన వారిని మార్చేందుకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. ఉండాల్సిన నిబంధనలో కనీసం ఒక్కటి కూడా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వేద డి అడిక్షన్ సెంటర్ ను మంగళవారం హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించారు. ఈ క్రమంలో అనేక అంశాలు బయటపడ్డాయి. వ్యసనాలకు అలవాటు పడిన వారి బాధలను తట్టుకో లేక కొంత మంది తమ కుటుంబ సభ్యులు కాపాడుకునేందుకు చేసే ప్రయత్నాలను ఈ సెంటర్ నిర్వాహకులు ఆసరాగా తీసుకుంటున్నారు. వేలాది రూపాయలు వసూలు చేస్తూ నాణ్యత లేని వంట పదార్థాలను అందజేస్తూ, సరైన శిక్షణ లేకుండా చిన్నపాటి జైలు జీవితాన్ని చూపిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఒక్కో రూముకు నలుగురు సభ్యులు ఒక బాత్రూం ఉండాల్సి ఉండగా ఒక్కో పొడవాటి రూమ్ లో 100 పైగా వ్యసనపరు లను ఉంచుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని వారు వివరించారు. జిల్లా వైద్యాధికారుల అనుమతు లతో పాటు సైకియాట్రిక్ వైద్యుల సమక్షం లో ఇక్కడ శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అటువంటి వ్యక్తులు ఎవరు లేకుండా తాగడుకి బానిసలుగా ఉండి తిరిగి వారే నిర్వాహకులుగా ఉంటూ వచ్చిరాని కౌన్సిలింగ్ పేరుతో సెంటర్‌ను నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. వ్యసనాలకు బానిసలైన కుటుంబ సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని టెస్టుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సెంటర్‌కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, స్థానిక జిహెచ్ఎంసి సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికేట్, వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ వంటి ఎటువంటి అనుమతులు లేవని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి నిబంధనకు విరుద్ధంగా ఉన్న సెంటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వేద సెంటర్ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి భూషణ్ మీడియాకు వివరించారు.

## బోనాల పండుగ
# వేడుకలలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూలై 22 ( జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని రావినారాయణరెడ్డి నగర్ గాలి పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలకు బోనాల పండుగ సందర్భంగా నిధులను సమకూర్చడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సిహెచ్ బుచ్చిరెడ్డి, నరసింహ, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జీవి రమేష్, శివ, సి శంకర్, ఎల్లయ్య, లక్ష్మయ్య, పద్మ, అంజమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# ఆభరణాల వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి..



**మల్కాజిగిరి, జూలై 22 (జనంసాక్షి) :** సూర్యాపేటలో ఇటీవల జరిగిన జ్యువెలరీ షాపు దొంగతనం ఘటన నేపథ్యంలో, నేరెడ్‌మెట్ పోలీసులు అప్రమత్తమయ్యారు. నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆభరణాల దుకాణాల యజమానులతో సిఐ సందీప్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఘటనను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ,ఆభరణాల దుకాణాలకు దొంగల నుంచి ఎల్లప్పుడూ ముప్పు పొంచి ఉంటుంది. దుకాణాల యజమానులు తమ భద్రతా వ్యవస్థలను పటిష్టం చేసుకోవాలనీ, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, రాత్రిపూట అదనపు భద్రతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు దుకాణం చుట్టూ తిరుగుతున్నా లేదా దుకాణంలోకి ప్రవేశించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నకిలీ ఆభరణాలను గుర్తించే విషయంలోనూ జాగ్రత్త వహించాలని సూచించారు. బంగారం దుకాణాల భద్రతా చర్యలపై పలు సలహాలు, సూచనలు చేశారు. భవిష్యత్తులో సూర్యాపేట జువెలరీ షాపులో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో పలువురు జ్యువెలరీ షాపు యజమానులు పాల్గొన్నారు.

## మండల పరిషత్
# పాఠశాల నూతన భవనము ప్రారంభోత్సవం



**కొడంగల్ జులై 21( జనంసాక్షి):** కొడంగల్ మండలం అంగడి రాయిచూరు అనుబంధ గ్రామము ధర్మపూర్ గ్రామములో మండల పరిషత్ పాఠశాల నూతన భవనము ప్రారంభోత్సవం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి రెబ్బెన కటక్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడల రాంరెడ్డి రామ్ రెడ్డి ,మాజీ సర్పంచులు బాల్ రెడ్డి,సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి,సాయిలు,గోవింద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.